శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిత



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం కమిషనర్ చాంబర్‌లో కమిషనర్‌గా హరిత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది ప్రజల సహకారంతో నగర వ్యాప్తంగా ఉత్తమమైన అభివృద్ధిని సాధిస్తామని ఆకాంక్షించారు. నగరపాలక సంస్థ అన్ని విభాగాలతో సమీక్షలు నిర్వహించి నగరాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తామని కమిషనర్ తెలిపారు. కార్పొరేషన్ అభివృద్ధికి గతంలో నెల్లూరులో పని చేసిన అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. అనంతరం కమిషనర్ మేయర్ చాంబర్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగా మేయర్ స్రవంతిని కలుసుకున్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌ను నగరపాలక సంస్థలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్దాసుపత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సిద్దానాయక్



**నెల్లూరు ఆగస్టు 3, ప్రభాతవార్త–వైద్యం** స్థానిక దర్గామిట్టలోని సర్వజన ఆసుపత్రి (పెద్దాసుపత్రి) కొత్త సూపరింటెండెంట్‌గా డాక్టర్ సిద్దానాయక్ గురువారం ఆసుపత్రిలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన కర్నూలు మెడికల్ కళాశాల ఆప్తాల్మిక్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా పదోన్నతిమ పొంది నెల్లూరుకు బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఆయన స్వస్థలం ఉమ్మడి కడప జిల్లా రాయచోటి, ఆయన ఇంటర్మీడియట్ పూర్వపు నెల్లూరు జిల్లా విద్యానగర్‌లో చదివారు. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డికి క్లాస్‌మేట్, కర్నూలులో మెడిసిన్ పూర్తి చేశారు. తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా మూడన్నర ఏళ్ళు, మరికొంతకాలం తిరుపతి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ఆయన అక్కడ పనిచేసిన కాలంలో రోగులకు ఎన్నో మెరుగైన సేవలందించారు. నెల్లూరులో బాధ్యతలు చేపట్టిన ఆయన మీడియాతో మాట్లాడుతూ పెద్దాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించడమే తన బాధ్యత అన్నారు. ఆసుపత్రిలో రేడియాలజిస్ట్ లేరని ప్రభుత్వంతో మాట్లాడి రేడియాలజిస్ట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉంచుతామన్నారు. ఆరోగ్యశ్రీని అభివృద్ధి చేస్తె రోగులకు మరిన్ని మెరుగైన సేవలందుతాయని ఆదిశగా కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను పలువురు డాక్టర్లు అభినందించారు. ఆయనను హెచ్‌డిఎస్ కోఆర్డినేటర్ కాకుటూరు.లక్ష్మిసునంద శాలువా కప్పి, పూలబొక్కే ఇచ్చి సిద్దానాయక్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 32మందితో రొట్టెల పండుగ నిర్వహణ కమిటీ

**నెల్లూరుటౌన్,ఆగస్టు 4 ప్రభాతవార్త** నెల్లూరు హజరత్ బారాషాహీద్ దర్గా రొటె ్టలపండుగ నిర్వహణ కమిటీని నియమిస్తూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారులు ఆగస్టు 3వ తేది ఉత్తర్వులు విడుదల చేశారు.32మంది సభ్యులతో కూడిన బృందం 5రోజులపాటు ఉత ్సవాలను నిర్వహించేందుకు ఈకమిటీని నియమించినట్లు ఉత్తర్వులలో పేరో ్కన్నారు.నెల్లూరు రంగనాయకులపేట ప్రాంతానికి చెందిన సయ్యద్ షాజహాన్‌ను ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా నియమించారు.ఉపాధ్యక్షులుగా షేక్.ఖాధర్‌భాషా,సభ్యులుగా సందానీభాష,పటాన్ గౌస్‌భాషా,షేక్.సలీమ్,షేక్.ఇమ్రాన్‌భాషా,పటాన్ జాకీర్‌ఖాన్,షేక్.అస్లామ్,సయ్యద్ షాన్‌వాజ్,సయ్యద్ మహాబూబ్‌భాష,పటాన్ ఫయాజ్,పటాన్ మీర్జాఖాన్,షేక్.నావీద్,పటాన్ అబ్దుల్,షేక్.గౌస్‌బాష, షేక్.రఫీ,కడమూరు అబ్దుల్ అజీజ్,సయ్యద్ అల్లాబక్ష్,షేక్.మీరాసాహేబ్,షేక్.ఖాధర్‌భాషా,ఫరూకీ మహేబీ–బీ సుభానీ,షేక్.రిజ్వాన్,షేక్.గౌస్‌అహ్మద్,షేక్,షాన్వాజ్,షేక్.ఖాన్‌భాష,సయ్యద్ జిలానీ, షేక్.రబ్బానీ,షేక్.షబ్బీర్,షేక్.అబ్దుల్ ఖదీర్,షేక్.అల్లాబక్ష్,షేక్.జాకీర్‌హుస్సే న్ తదితరులు సభ్యులుగా ఉన్నారు.

## విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోండి




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త** ప్రభుత్వ వసతిగృహాలలో వుండే నిరుపేద, మధ్యతరగతికి చెందిన విద్యార్దులను కన్నబిడ్డలా చూసుకోవాలని వారికి మెరుగైన విద్యతోపాటు నిర్దేశించిన పౌష్టికాహారాన్ని అందజేయాలని జిల్లా రెవెన్యూ అధికారి సీ.వెంకటనారాయణమ్మ వసతిగృహ సంక్షేమాధికారులను, సహాయ సంక్షేమాధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఎస్‌సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వహాస్టళ్ళకు సంబంధించిన అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటుచేసిన డిఆర్వో ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్ విద్యార్దులు ఆయా హాస్టళ్ళ వార్డెన్లు తమ కన్నబిడ్డల్లా చూసుకోవాలన్నారు. తమ పిల్లల పట్ల ఏ విధమైన జాగ్రత్తలు తీసుకుంటారో..హాస్టల్ విద్యార్దులపై అదేవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలన్న ఆమె వారికి మెరుగైన విద్యను అందించడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన మేర పౌష్టికాహారం అందజేయాలన్నారు. నిబద్దతగా పనిచేయాలని...సమయపాలన పాటించాలని వసతిగృహా సంక్షేమాధికారులకు సూచించిన వెంకటనారాయణమ్మ హాస్టల్ విద్యార్దులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అలాగే ప్రతి హాస్టల్‌లోనూ నిర్దేశించిన విధంగా పేరెంట్స్ కమిటీ సమావేశాలు..అడ్వైజరీ కమిటీ సమావేశాలు నిర్వహించాలన్న డిఆర్వో ప్రతి హాస్టల్‌లోనై ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటుచేయాలన్నారు. ఇక విద్యార్దులకు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు చెందిన డాక్టర్లచే తరచుగా వైద్యపరీక్షలు జరపాలన్న ఆమె బాలికలు లైంగిక వేధింపులకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విద్యాసంవత్స రంలో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్దులపై శ్రద్ద తీసుకోవాలని వెంకటనారాయణమ్మ ఈ సందర్భంగా సూచించారు. కాగా ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, గిరిజన సంక్షేమశాఖాధికారి పరిమళ, జిల్లాలోని అందరు అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఇంద్రాక్షి అమ్మవారి తిరునాళ్ళు

**మర్రిపాడు,ఆగస్ట్4,ప్రభాతవార్త:** మండలంలోని చుంచులూరు గ్రామంలో వెలసియున్న ఇంద్రాక్షి అమ్మవారి తిరునాళ్ళు శుక్రవారం నుండి ప్రారంభమవుతాయి. గురువారం గణపతిపూజ , లక్ష్మీ గణపతి హోమం, స్కందహోమం తదితర పూజలు నిర్వహించారు. శుక్రవారం వరలక్ష్మీవ్రతం సందర్భంగా విశేష పూజా కార్యరకమాలు, అభిషేకాలు, సామూహిక వరలక్ష్మీవ్రతం, పొంగళ్ళు, బాణాసంచా వేడుక , గ్రామోత్స వం , సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో వేడుకగా నిర్వహిస్తారు. ఈ వేడుకలకు ఇతర ప్రాంతాల్లో స్థిరపడి ఉన్న భక్తులు వేలాదిగా హాజరుకానున్నారు. ఇంద్రాక్షి అమ్మవారిని ఆరోగ్యప్రదాయినిగా భక్తులు కొలుస్తారు. అమ్మవారిని నమ్ముకుంటే ఎలాంటి అనారోగ్యాలైనా నయమవుతాయని విశ్వసిస్తారు.

# రొట్టెల పండుగను విజయవంతం చేయండి

**నెల్లూరుటౌన్,ఆగస ్టు 4 ప్రభాతవార్త** నెల్లూరునగరంలోని బారాషహీద్ దర్గా,స్వర్ణాల చెరువు వద్ద ఆగస్టు 9వ తేది నుంచి 13వ తేదీ వరకు ఘనంగా జరగనున్న రొట్టెల పండుగను విజయవంతం చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రజలను కోరారు.దర్గా ప్రాంగణంలో గురువారం రొట్టెల పండుగ ఆహ్వాన గోడపత్రికలను ఎమ్మెల్యే లాంచనంగా ఆవిష్కరించారు.రాష్ట్ర స్థాయి పండుగగా గుర్తింపు పొందిన నెల్లూరు రొటె ్టల పండుగకు విశేష సంఖ్యలో ఆంధ్ర,తెలంగాణ,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారన్నారు.ఇందుకు తగిన విధంగా భక్తులకు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే వివిధశాఖల అధికారులకు సూచించారు.అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కలిసి కట్టుగా పనిచేసి రొటె ్టల పండుగను విజయవంతం చేయాలని సూచించారు.భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు జరగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రధానంగా శానిటేషన్‌పై దృష్టి కేంద్రీకరించాలన్నారు.ఈకార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షులు సయ ్యద్ షాజహాన్,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిణివ కనకదుర్గాభవాని,వక్‌బోర్డ్ జిల్లా ఇన్పెక్టర్ షేక్.అహమ్మద్‌భాషా పాల్గొన్నారు.



# పెంచలయ్య మృతిపై తల్లిదండ్రుల ఫిర్యాదు



**వెంకటాచలం, ఆగస్టు 4, ప్రభాతవార్త :** గత నెల 31వ తేదీ ఆదివారం రాత్రి మండల పరిధిలోని గుడ్లూరువారిపాళెం గ్రామానికి చెందిన మైలారపు పెంచలయ్య (35) తన ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందిన సంగతి విదేయమే. అయితే పెంచలయ్య మృతి పట్ల పలు అనుమానాలు కుటుంబసభ్యులు వ్యక్తం చేశారు. 3వ తేదీ కుటుంబసభ్యులు వెంకటాచలం పోలీసుస్టేషన్‌లో పెంచలయ్యను హత్య చేశారని అనుమానం ఉన్నట్లు ఫిర్యాదు చేశారు.

దీంతో గురువారం వెంకటాచలం పోలీసులు, తహసీల్దారు నాగరాజు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆధ్వర్యంలో మృతదేహాన్ని వెలికి తీసి శవపంచనామా నిర్వహించారు. అనంతరం సిఐ జగన్మోహన్‌రావు మాట్లాడుతూ పెంచలయ్య మృతిపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు విచారణ జరిపి పోస్టుమార్టం నిర్వహించారని, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దానిపై చర్యలు చేపడతామన్నారు.

**పెంచలయ్యది హత్య : కుటుంబసభ్యులు**

పెంచలయ్యను తన భార్య వివాహేతర సంబంధం కారణంగానే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిందని పెంచలయ్య తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. హత్యకు గల ఫోన్ సంబాషణ, కొన్ని వివరాలు ఫోన్‌లో నమోదై ఉన్నాయని, అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుని ప్రణాళిక ప్రకారమే హత్య చేయించిందని బంధువులు తెలిపారు. పోలీసులు నిస్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని తెలిపారు.

# లైంగిక వేధింపులకు పాల్పడితే కఠినచర్యలు

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త** జిల్లాలోని ప్రభుత్వ వసతిగృహాలలో బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు హెచ్చరించారు. ప్రభుత్వ హాస్టళ్ళలో బాలికలపై లైంగిక వేధింపులు అరికట్టుట..హాస్టళ్ళలో రోజువారీ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆయన గురువారం సాయంత్రం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టళ్ళలో బాలికల సంరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని..బాలికలకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటుచేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం సూచించిన విధంగా హాస్టళ్ళలో రోజువారీ కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, జిల్లాపరిషత్ సీఈఓ వాణి, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరిమళ, జిల్లా పంచాయితీ అధికారి ఎం.ధనలక్ష్మి, డ్వామా పీడీ తిరుపతయ్యలు పాల్గొన్నారు.



# సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవు

**సైదాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:** గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని నెల్లూరు జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ హెచ్చరించారు. మండల కేంద్రమైన సైదాపురంలోని సచివాలయం -1 కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను, రికార్డులను పరిశీలించారు. అయితే సచివాలయంలో ప్రభుత్వానికి సంబంధించిన సర్వీసులు పెండింగ్ ఉండడం, రికార్డులు సరిగా లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో పని చేసే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని, లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సచివాలయ కేంద్రాల్లో వివిధ సర్వీసులు పెండింగ్ లేకుండా రికార్డులను సరిగా ఉంచుకోవాలని సూచించారు.

తహసీల్దారు పి.కృష్ణ, ఏవో పురుషోత్తం శివకుమార్, ఈవోపీఆర్‌డి శశింద్రాణి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# రియల్టర్లు, లైసెన్సు ఇంజనీర్లతో సమీక్ష

**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 04, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్మించ తలపెట్టిన జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్ (ఎంఐజి లేఅవుట్)లను పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ విధానము ద్వారా అభివృద్ధి చేయడానికి ఆసక్తి కలిగిన రియల్టర్స్, డెవలపర్లు, ఇంజనీర్లు, లైసెన్సు ఎల్‌టిపిలతో గురువారం నుడా కార్యాలయంలో వైస్‌చైర్మన్ వై.ఓ.నందన్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి ఆదాయము కలిగిగిన ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు అనువైన ధరలలో మంచి ప్రమాణాలు కలిగిన లేఅవుట్‌లలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వము పిపిపి పద్ధతిన లేఅవుట్ వేయడానికి మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. ఈ విధానములో ఆసక్తి కలిగిన డెవలపర్స్ లేఅవుట్ వేయడానికి అనువైన స్థలాన్ని కలిగి ఉండి, నుడా ప్రమాణాలు పాటిస్తూ, లేఅవుట్‌ను అభివృద్ధి చేసి అందులో 40 శాతం ప్లాట్లను నుడా వారికి ఇచ్చిన యెడల వాటిని ఎంఐజి గ్రూపు వారికి జిల్లా సెలక్షన్ కమిటీ నిర్ణయించిన ధరల మేరకు అందజేస్తారని వివరించారు. అలాగే మిగిలిన 60 శాతం ప్లాట్లను డెవలపర్స్ మార్కెట్ రేట్లకు అనుగుణంగా అమ్ముకునే వెసలుబాటును కలిగిఉంటారని తెలియజేశారు. మొత్తం రెవెన్యూ 96 శాతం డెవలపర్స్‌కు, 3 శాతం యుడిఎ కు, మిగిలిన 1 శాతం కన్సల్టెంట్ వారికి కేటాయించబడునని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నుడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎన్.ఈశ్వరరాజు, అకౌంట్స్ ఆఫీసర్ పి.వెంకటేశ్వర్లు, ఎడిఎం వేణు పాల్గొన్నారు.




# బిజేవైఎం యువ సంఘర్షణ ర్యాలీలో ఉద్రిక్తత

**నెల్లూరు ఆగస్టు 4 ప్రభాతవార్త–హరనాధపురం** ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా యువమోర్చా తలపెట్టిన యువసంఘర్షణ బైక్ ర్యాలి నెల్లూరులో ఉద్రిక్త పరిస్థితుల మధ్య సాగింది. తిరుపతిలో మంగళవారం బయలుదేరిన యువ సంఘర్షణ బైక్‌ర్యాలి గురువారం ఉదయం నగరంలోని అయ్యప్పగుడి వద్దకు చేరుకుంది. భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యదర్శి వై.సత్యకుమార్ జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసిందంటూ తీవ్రస్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజావ్యతిరేక విధానలను అవలంబిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై పోరాటాలు సాగిస్తామన్నారు. యిందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బిజేవైఎం ఆధ్వర్యంలో యువ సంఘర్షణ ర్యాలీలను చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం భారీగా కార్యకర్తలతో బయలుదేరిన బైక్‌ర్యాలీ అయ్యప్పగుడి వద్దనుండి వేదాయపాళెం సెంటర్, దర్గామిట్ట మీదుగా కెవిఆర్ పెట్రోల్ బంకు వద్దకు చేరుకోగా అక్కడ పోలీసులు అడ్డుకున్నారు. నగరంలో ర్యాలీకి అనుమతిలేదంటూ స్పష్టం చేశారు. దీంతో బైక్‌ర్యాలీలో పాల్గొన ఆపార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోకవర్గ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. సుమారు గంటపాటు ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోగా బిజేపి నాయకుల కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నంలో జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ సొమ్మసిల్లిపోయారు. దీంతో మరింత రెచ్చిపోయిన కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భరత్‌కుమార్ యాదవ్‌ను ఆసుపత్రికి తరలించారు. గంటపాటు జరిగిన వాగ్యుద్దంతో ఆప్రాంతంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయమేర్పడింది. వాహనదారులు ఎటువెళ్ళాలో తెలియక యిబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ బైక్‌ర్యాలీలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేంద్రరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## అర్చక నివాస స్థలానికి భూమి పూజ



కలువాయి ఆగష్టు 4 ప్రభాతవార్తకలువాయి మండలంలోని రాజుపాళెం సమీపంలో ఉండే పరమానంద ఆశ్రమంలోగురువారం రాజుపాలెంకి చెందిన ఎన్ఆర్ఐ నందిమండలం నిరంజన్‌రాజు పూజా శంకర్ దంపతులు 25 లక్షల రూపాయాల వ్యయంతో అర్చక నివాస స్థలానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు రామాచార్యులు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఆశ్రమాభివృద్ధికి ఎల్లప్పుడు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భవిష్యత్తులు మరెన్నో అభివృద్ధి పనులకు ముందుంటామని ఈ సందర్భంగా దాతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామాచార్యులతోపాటు ఆలయ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నకిలీలతో వాస్తవిక కళాకారులకు కలంకం




**నెల్లూరుటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త** దసరా, దీపావళి, శ్రీరామనవమి తదితర పండుగ దినోత్సవం ఆయా ప్రాంతాలలో పాటకచేరీల ద్వారా జీవనోపాది అందిపుచ్చుకుంటున్న వాస్తవిక కళాకారులకు నకిలీల బెడద అధికంగా ఉందని దీంతో వాస్తవ కళాకారుల కళకు ఆటంకం ఏర్పడుతుందని నెల్లూరుజిల్లా సినీ ఆర్కెస్ట్రా మ్యూజిషియన్స్ అసోసియేషన్ కమిటీ పేర్కొంది. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కళకు సంబంధంలేని కొంతమంది ఈవెంట్స్ అనే పేరుతో పొరుగు రాష్ట్రాలైన బొంబాయి, ఒరిస్సా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి అమ్మాయిలను వందల సంఖ్యలో నెల్లూరు నగరానికి తీసుకుని వచ్చి వారికి ఆసరా కల్పించి వారి చేత నృత్యాల పేరుతో అశ్లీల ప్రదర్శనలు ఇవ్వడమే కాకుండా అదే ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుందన్నారు. నకిలీ కళాకారులైన ఇటువంటి వారు అలాంటి ప్రదర్శనలు చేయడం వల్ల స్థానికంగా ఉన్న వాస్తవిక కళాకారులకు సమాజంలో గౌరవ, మర్యాదలు లేకుండా పోతుందన్నారు. ఈవెంట్స్‌కు కళలకు సంబంధం లేదని నకిలీ కళాకారులు దళితరులుగా ఏర్పడి కళా వ్యవస్థకే చెడ్డపేరు తెస్తున్నారని ఇలాంటి వారిపై పోలీసుయంత్రాంగం దృష్టి సారించాలని కోరారు. జిల్లాలో 47 సినీ ఆర్కెస్ట్రా జాబితాలో గుర్తింపు కలిగి ఉన్నారని వారిజాబితాను స్థానిక పోలీసుస్టేషన్లకు పంపుతామని పోలీసులు తగిన చర్యలు తీసుకుని నకిలీ కళాకారులను అడ్డుకోవాలని కోరారు. ఈసమావేశంలో అధ్యక్షులు రాజశేఖర్, మాజీ అధ్యక్షులు కళాంజలి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు డీజే జీవన్, కార్యదర్శి కేదార్, కోశాధికారి రవితేజ, సంయుక్త కార్యదర్శి చిన్నబాబు, కార్యవర్గ సభ్యులు రాయల్ భాస్కర్, భానుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా లో చైతన్య విద్యార్థులు




**పొదలకూరు ఆగష్టు 4 ప్రభాతవార్త** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా అనే కార్యక్రమాన్నిబుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని రాంనగర్ సెంటర్ నుండిబస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈక్యాక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనసర్కిల్ ఇనస్పెక్టర్ సంఘమేశ్వరరావు, ఒలంపియాడ్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి బహుమతులు అందజేసి క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా కార్యక్రమాంలోభాగంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల ప్రిన్సిఫల్‌హర్ష వర్ధన్‌రెడ్డి మాట్లాడుతు శ్రీచైతన్య స్కూల్ ఆద్వర్యంలో ఏడాదిలో ప్రతి మాసంతమ స్కూల్ ఆద్వర్యంలో ఏదో కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. ఇందులోబాగంగా ఆగష్టు 15న స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉజ్వల భారత్‌అనే టీంతో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నట్లుగా వెల్లడించారు. అంతేకాకుండాపరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటిదాని పరిరక్షణ బాధ్యత వారిదేనని తెలిపారు ఏజిఎం శ్రీకాంత్, ఆర్ఐ వినయ్‌కుమార్, కో ఆర్డినేటర్ నాగరాజు, భాషా, ఏఒ కిరణ్‌కుమార్, డీన్ హాజరత్‌బాబు, ప్రైమరీ ప్రీం ఇన్‌చార్జి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 28న విఆర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నెల్లూరుటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని చారిత్రాత్మక చరిత్ర కలిగిన వెంకటగిరి రాజాస్ కాలేజిలో 1970–79 మధ్య విద్యా సంవత్సరంలో డిగ్రీ కోర్సు చదివిన పూర్వ విద్యార్థిని, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆగస్టు 28న ఆదివారం ఉదయం 9గంటల నుండి స్థానిక విఆర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని నెల్లూరు విఆర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఫ్రెండ్స్ కమిటీ ముఖ్య సమన్వయకర్త సురపనేని విద్యాసాగర్ తెలిపారు. నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ 1970–79 విద్యా సంవత్సరాల కాలంలో బిఏ, బికాం, బిఎస్సీ తదితర డిగ్రీ కోర్సులు చదివి వివిధ స్థాయిలలో స్థిరపడిన వారంతా సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. ఆనాడు విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సత్కరించుకునేందుకు ప్రణాళిక చేయబడిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈసమావేశంలో పూర్వవిద్యార్థులుఎస్. విద్యాసాగర్, ఎన్. కృష్ణ కుమార్, సివై. భాస్కర్, జి. మురళీ, ఎం. ప్రభాకర్, డాక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం, జెవి. సుబ్బారావు, ఆర్. సుధాకర్ పాల్గొన్నారు.

## ఆదూరుపల్లి మీదుగా బెంగుళూరుకు బస్సు

చేజర్ల, ఆగస్ట్4, ప్రభాతవార్త: చేజర్ల మండలం ఆదూరుపల్లి మీదుగా బెంగుళూరుకు ఆత్మకూరు మీదుగా బస్సును నడుపుతున్నట్లు ఆత్మకూరు డిపో మేనేజర్ కరిమున్నీసా తెలిపారు. ఆత్మకూరులో సాయంత్రం 4–30గంటలకు బయలుదేరి చేజర్ల, ఆదూరుపల్లి, కలువాయి మీదుగా ఈ బస్సు బెంగుళూరు వెళుతుందని ఆమె పేర్కొన్నారు. ఆదూరుపల్లిలో 5–40గంటలకు బయలుదేరుతుందనితెల్లవారుజామున 4–30గంటలకు బెంగుళూరు చేరుకుంటుందని ఆమె తెలిపారు. ఎక్స్‌ప్రెస్ బస్సును ఈ ప్రాంత ప్రయాణీకులు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

## ఆటో ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

ఉలవపాడు, ఆగస్టు4, ప్రభాతవార్త ఉలవపాడు బస్టాండ్‌లోని వినాయకుడి ఆలయం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చెనికల విజయమ్మ(55) మహిళ తీవ్రంగా గాయపడింది. రోడ్డుపై నడిచి వెళ్తున్న ఆమెను ఆటో ఢీకొట్టింది. ఆటో డ్రైవర్ మద్యం సేవించి అతివేగంతో వెళుతూ ఆమెను ఢీ కొట్టడం జరిగింది. విజయమ్మకు తీవ్ర గాయాలు కావడంతో ఉలవపాడులోనిసామాజిక వైద్యశాలలో చేర్పించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలకుతీసుకుని వెళ్లారు.

## గడ్డం కోటారెడ్డి పుస్తకావిష్కరణ ఈ నెల 7న

**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** నక్సల్బరీ వెలుగులో శ్రీకాకుళ సాయుధ పోరాటంలో అమరుడైన కామ్రేడ్ గడ్డం కోటారెడ్డి 48వ వర్ధంతిని పురస్కరించుకొని కావలి షాదీ మంజిల్‌లో ఈ నెల 7వ తేది ఉదయం 10 గంటలకు స్మారకోపన్యాసం, సంస్మరణ సభ, పుస్తకావిష్కరణ కార్యక్రమాలు జరుగుతాయని గడ్డం కోటారెడ్డి స్మారక కమిటీ కన్వీనర్ గడ్డం రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సభకు పౌరహక్కుల సంఘం నెల్లూరు జిల్లా శాఖ గౌరవాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది ఒ. అబ్బాయిరెడ్డి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. పుస్తక ఆవిష్కరకర్తగా నెల్లూరు సీనియర్ న్యాయవాది తన్నీరు కోటయ్య వ్యవహరిస్తారని తెలిపారు. 'ప్రశ్నించడం నేరమైన ప్రజాస్వామ్యం' అనే అంశంపై విరసం రాష్ట్ర నాయకులు జి. కళ్యాణ్‌రావు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విప్లవకారులు పాల్గొని జయప్రదం చేయాలని గడ్డం రామకృష్ణారెడ్డి తెలిపారు.

## నేడు ఆజాదికా అమృత మహోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు



**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** కావలి పట్టణ విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆజాదికా అమృతమహోత్సవం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కావలి మున్సిపల్ కమిషనర్ బి. శివారెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 1వ తేది నుంచి 15వ తేది వరకు నిర్వహిస్తున్న ఆజాదికా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శివారెడ్డి తెలిపారు. ప్రజాప్రతి నిధులు, ప్రజలు ఈ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తల్లి పాలు బిడ్డకు శ్రేష్ట




వరికుంటపాడు, ఆగస్టు, ప్రభాతవార్తః పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్టమని మహిళా సంరక్షణ కార్యదర్శి ఫరీదా, ఎ.ఎన్.ఎం సురేఖలు అన్నారు. బుధవారం మండలంలోని నల్లబోతులవారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలని నిర్వహించారు. గువ్వాడి మైన్, ఎస్.సి సెంటర్, కాన్‌చెరువు, ఇస్కపల్లి, అంగన్‌వాడీ కేంద్రాలకు సంబందించిన తల్లులకు తల్లిపాలువాటి ఆవశ్యకతపై వివరించారు. అలాగే పుట్టిన బిడ్డకు పట్టించే ముర్రుపాలు వ్యాదినిరోదకశక్తిని పెంచేందుకు ఔషదంలా పనిచేస్తుందన్నారు. తల్లిపాలలో ప్రోటీన్స్, మాంసపు కృత్తులు తగి నంతగా వుంటియి కాబట్టి తప్పనిసరిగా తల్లి బిడ్డకు ముర్రుపాలు అందించాల న్నారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలువిజయలక్ష్మి, సుజాత, సుబ్బ లక్ష్మమ్మ, భవాని, రూతమ్మ, పాల్గొన్నారు.

## ఎం.ఎల్.ఎ, ఎం.పి నిధులతో కొండాపుం మండలాన్ని అభివృద్ధి చేయాలి



**కొండాపురం, ఆగస్టు4, ప్రభాతవార్తః** జిల్లాలో వెనుక బడిన కొండాపురం మండలాన్ని ఎం.పి, ఎం.ఎల్.ఎ నిధులతో అభివృద్ధి చేయాలని లోక్‌సత్తా సభ్యుడు ఎం. మాలకొండారెడ్డి గురువారం కొండాపురం మండల ఎం.పి.పి బొడ్డు అనూరాధాను కోరారు. చింతలదేవి కామదేను ప్రాజెక్టును సోమశిల ఉత్తరకాలువ మరమ్మత్తులను త్వరితగతిన పూర్తయ్యేవిదంగా ఎం.పి, ఎం.ఎల్.ఎ లతో చర్చించి పనులు పూర్తయ్యే విదంగా కృషిచేయాలన్నారు.

## యువ సంఘర్షణ యాత్రను విజయవంతం చేయండి

**జలదంకి, ఆగస్టు4, ప్రభాతవార్తః**రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా బి.జె.పియువమోర్చా ఆద్వర్యంలో చేపట్టిన యువ సంఘర్షణ యాత్రను విజయవంతం చేయాలని ఆపార్టీయువ మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కోకన్వీనర్ వడ్డే శ్రీనాద్‌రెడ్డ గురువారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈయాత్ర శుక్రవారం మధ్యాహ్నం జలదంకికి చేరుకుంటుందని కావున మం డలంలోని నిరుద్యోగ యువత, మహిళు అదిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## నాడు-నేడు ఫేజ్2 పై సమావేశం

ఉలవపాడు రూరల్, ఆగస్టు4, ప్రభాతవార్తమండలపరిషత్ కార్యాలయంలో గురువారం నాడు–నేడు ఫేజ్2 కు సంబంధించిన సమావేశం నిర్వహించారు. మౌళిక సవతుల గురించి చర్చించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు పేర్కొన్నారు. ఎంపిడివో చెంచమ్మతో పాటు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, సిఆర్‌పిలు, వెల్‌ఫేర్ అసిస్టెంట్లు తదితరులు హాజరైయ్యారు.

## విచారణ కమిటీని పునరుద్ధరించాలంటూ వినతి

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త** నెల్లూరులోని కస్తూరిదేవీ బాలికా విద్యాలయం వ్యవహారాలపై జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణా కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ సామాజిక ఉద్యమ కార్యకర్త డాక్టర్ వసుంధర ముఖ్యమంత్రి కార్యాలయ కార్యాదర్శి–ఐఏఎస్ అధికారి కె. ధనుంజయరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఐదేళ్లుగా కస్తూరిదేవి బాలికా విద్యాలయం పరిరక్షణ గురించి జరుగుతున్న ఉద్యమం గురించి, కస్తూరిదేవీ విద్యాలయ భూములు, విద్యేతర వాణిజ్య సముదాయాలకు భూమి అన్యాక్రాంతం, సీఎస్ఆర్ పేరుతో అభివృద్ధి చేస్తామని విద్యాలయాన్ని తమ చేతుల్లో పెట్టుకున్న వైనాన్ని, విద్యాసంస్థల ఆస్తులు, ఎయిడెడ్ విద్యాసంస్థ నిర్వహణ, రికార్డులు, బ్యాంక్‌నిల్వలు, ఖర్చులు తదితర అంశాలపై ప్రభుత్వం 8 మంది సభ్యులతో వేసిన కమిటీ వేసి నెలరోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించడం.. విచారణ జరక్కుండా కోర్టు నుండి స్టే ఆర్డర్ తీసుకురావడం తదితర విషయాలను వసుంధర ఈ సందర్భంగా ధనుంజయరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపధ్యంలో జేసీ చైర్మన్‌గా గల విచారణా కమిటీని పునరుద్ధరించాలని.. మహిళా స్వావలంబన కోసం కృషిచేసిన పొణకా కనకమ్మ పేరిట మహిళా నైపుణ్య విశ్వ విద్యాలయం ఏర్పాటుచేయాలని.. ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నెల్లూరులో ఆమె విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని వసుంధర ఈ సందర్భంగా ధనుంజయరెడ్డిని కోరారు.

## నారాలోకేష్‌పై వైసిపి దుష్ప్రచారం



పొదలకూరు ఆగష్టు 4 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానక్యాదర్శి నారాలోకేష్‌పై వైసిపి పార్టీ సోషల్ మీడియా దుష్ప్రచారం చేస్తుందని ఇందుకు పాలుపడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటు టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యాక్షులు కలగట్ల సందీప్ ఆధ్వర్యంలో టిడిపి యువత, మహిళా నాయకులు పొదలకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలగట్ల సందీప్ మాట్లాడుతు నారాలోకేష్ ఎదుగుదలని జీర్ణించుకోలేని వైసిపి రానున్న ఎన్నికలలో టిడిపిదే విజయం అనే వాస్తవాన్ని జీర్ణించుకోలేక విఫలప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మండల కేంద్రమైన పొదలకూరులోని స్థానిక సర్కిల్ పోలీస్ కార్యాలయానికి టిడిపి యువత మహిళా నాయకులతో గురువారం తరలివచ్చారు. ఈ సందర్భంగా విలేఖర్లతో మాట్లాడుతు వైసిపికి చెందిన విజయసాయిరెడ్డి, దేవేందర్‌రెడ్డి పై కేసు నమోదు చేయాలని ఫిరా ్యదులు ఇచ్చిన నేపద్యంలో చర్యలు తీసుకునే వరకు పోరాడతామని ఆయన ప్రకటించారు. నారాలోకేష్ చిన్నమ్మ సహజమరణం చెందినపట్ల దిగ్భ్రాంతికి గురైన సమయంలో నారాలోకేష్ ఒత్తిడి వల్లే ఆమె చనిపోయిదంటు విషప్రచారానికి వైసిపి సోషల్ మీడియా విష ప్రచారం చేస్తుందని విమర్శించారు గతంలో కూడా విజయసాయిరెడ్డి కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వరస్వామికి చెందిన పింక్‌డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందంటు అసత్య ఆరోపణలు చేసి నిఘతేల్చలేక సిగ్గుపడుతు తలదించుకున్నారని సందీప్ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ అద్యక్షులు సూర్య, తెలుగుయువత నాయకులు రాజశేఖర్‌రెడ్డి, జహీర్, ఆదాల మురళీ, ప్రభాకర్, దేవినేని శరత్, రోహిత్, తెలుగు మహిళా నాయకులు సుగుణమ్మ, అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో ప్రత్యేకపూజలు



**సంగం ఆగష్టు 4 ప్రభాతవార్త** సంగం మండలంలోని వెంగారెడ్డిపాలెం గ్రామంలో సాయిబాబా మందిరంలో గురువారం సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి స్వామి వారికి ప్రత్యేకంగా పల్లకీసేవ ఉత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారినిదర్శించు కున్నారు. సాయినామ సంకీర్తనలు ఆలపించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగాగ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి కుటుంబసభ్యులు వ్యవహరించారు.

## బాలకృష్ణారెడ్డినగర్‌లో పది మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

కావలి రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త కావలి బాలకృష్ణారెడ్డినగర్‌లో పాటుబడిన ఇంటి మిద్దె మీద పేకాట ఆడుతున్నారన్న సమాచారం రాగా కావలి రూరల్ ఎస్ఐ వీరేంద్రబాబు గురువారం సిబ్బందితో దాడులు చేశారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న బాలకృష్ణారెడ్డినగర్‌కు చెందిన పది మందిని, 4 వేల 250 రూపాయల నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# భూసేకరణ ప్రక్రియ మరింత వేగవంతం

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త జిల్లాలో తెలుగుగంగ, సోమశిల ప్రాజెక్ట్‌లకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ టి. బాపిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం నెల్లూరులోని తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ కార్యాలయంలో ఆయా అధికారులతో సమావేశమైన ఆయన సోమశిల హైలెవల్‌కెనాల్ తదితర ప్రాజెక్ట్‌లకు సంబంధించిన భూసేకరణపై సుదీర్ఘంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాజెక్ట్‌లకు సంబందించి 6 వేల ఎకరాల భూసేకరణ చేయాల్సివుందన్నారు. ఇందులో సుమారు 4 వేల ఎకరాలు ప్రభుత్వభూములుకాగా మిగిలినది పట్టాభూములుగా పేర్కొన్న ఆయన మండలాలవారీగా ఆయా భూముల సేకరణ వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వభూములకు సంబందించి ఆయా తహసీల్దార్ల నుండి జినైన్ సర్టిఫికేట్లు తెప్పించుకోవాలన్న ఆయన పట్టాభూములకు సంబంధించి రైతులతో సమావేశాలు నిర్వహించడం, పరిహారం చెల్లింపులపై వారికి అవగాహన కల్పించడం చేయాలన్నారు. కాగా ఈ సమావేశంలో రాపూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవీసుధాకర్‌తోపాటు రాపూరు, ఆత్మకూరు భూసేకరణ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# ఏపిని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్

కందుకూరు, ఆగస్టు4, ప్రభాతవార్తజగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో ఆంధ్రప్రదేశ్‌ను మదా ్యంధ్రప్రదేశ్‌గా మార్చా రని కందుకూరు నియోజకవర్గ టిడిపిఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం పట్టణం లోని 26వ వార్డు కేసరిగుంట కాలనీ ప్రాంతంలో బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలపై కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల హక్కులను కాలరాస్తున్నారని దుయ్యబట్టారు. కోడికత్తి డ్రామా బట్టబయలు అయ్యిందన్నారు. తల్లి, చెల్లిని ఇంటికి పంపించారని విమర్శించారు. బాబాయిని హత్యచేసి గుండె పోటుగా చిత్రీకరించి అనంతరం తెలుగుదేశంపై రుద్దారని నాగేశ్వరరావు విమర్శించారు. అలాగే ఎన్‌టిఆర్ కూతురు కంటమనేని ఉమామహేశ్వరి చనిపోతే వాళ్ల బాబాయిలాగా జగన్‌తెలుగుదేశంపై రుద్దాలని సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అందరూ జగన్‌లాగా ఉండరని ఇది ప్రజలు గమనించారని చెప్పారు. తప్పులు చేసి జగన్‌లాగా తప్పించుకోవాలని చూస్తే ఏరోజైనా చట్టానికి చిక్కుకోవాల్సిందేనని నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమం మునుపు టిడిపి మహిళల ఆధ్వర్యంలో ఆయన పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వైసీపి సోషల్ మీడియా చేస్తున్న దుష్ప్రచారంపై ఫిర్యాదుచేశారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో దివి సౌభాగ్య, రాజ్యలక్ష్మి, కల్లూరి శైలజ, ఆదెమ్మ, ఉమ తదితర మహిళలుఉన్నారు. కాగా 26వ వార్డులో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో స్థానిక నేతల తోపాటు గోచిపాతల మోషే, షేక్. సలాం, రఫీ, చిలకపాటి మధు, ముచ్చు వేణు, వడ్డెల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఈఎస్ఎస్ఏ జిల్లా కార్యవర్గ ఎన్నిక

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్స్–స్టాటిస్టిక్స్ సబార్డినేట్ సర్వీస్ అసోసియేషన్ (ఏపీఈఎస్ఎస్ఏ) జిల్లా కార్యవర్గ ఎన్నిక గురువారం కలెక్టరేట్ ఆవరణంలోని జిల్లా కార్యాలయంలో జరిగింది. జిల్లా కార్యవర్గ అధ్యక్షులుగా సద్దా శ్రీనివాసులు, కార్యదర్శిగా ఆర్. రామ్‌కిషోర్, ఉపాధ్యక్షులుగా ఎన్. రామకృష్ణారావు, జాయింట్ సెక్రటరీగా పి. లక్ష్మీకుమారి, కోశాధికారిగా పి. చంద్రశేకర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఈ కార్యవర్గ పదవీకాలం మూడేళ్ళు వుంటుంది.



## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం



అనంతసాగరం,ఆగస్ట్4,ప్రభాతవార్త: తల్లిపాడు బిడ్డకు శ్రేష్టమని పాతదేవరాయపల్లి సర్పంచ్ రమీజాబీ పేర్కొన్నారు. అనంతసాగరం మండలం గౌరవరం సెక్టార్ పరిధిలోని పాతదేవరాయపల్లి లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రమీజాబీ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఖచ్చితంగా ఇవ్వాలన్నారు. తద్వారా బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త చెరుకూరు పెంచల నరసమ్మ మాట్లాడుతూ సూపర్‌వైజర్ రత్నమ్మ ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించామన్నారు. తల్లులు పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బాలింతలకు ఆమె సూచించారు. అనంతరం సర్పంచ్ రమీజాబీ తల్లులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వహజదా, మహిళాపోలీస్ కురిశా, డిజిటల్ అసిస్టెంట్ మనోజ్, గ్రామ రెవెన్యూ అధకారి శ్రీనివాసులు , అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యాప్రధాతకు ఘన నివాళులు



**వింజమూరు,ఆగస్ట్4,ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ గ్రామంలో విద్యా ప్రధాతగా కీర్తి ప్రతిష్టలు గడించిన చాకలికొండ గ్రామ ఆర్‌కె ఉన్నతపాఠశాల అధినేత అయిన చాకలికొండ రాధాకృష్ణమూర్తి 4వ వర్ధంతిని గురువారం చాకలికొండ గ్రామ ప్రభుత్వ ఆర్‌కె ఉన్నతపాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం ఉపాధ్యాయులు ఆర్‌కె విద్యాభివృద్ధికి చేసిన సేవలను మననం చేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ చాకలికొండ లో సుమారు 62సంవత్సరాల క్రితం 1నుండి5వ తరగతి వరకు ఎలిమెంటరీ పాఠశాలను , 6నుండి10వ తరగతి వరకు సెకండరీ పాఠశాలను స్థాపించి నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించారన్నారు. అప్పట్లో సుదూర ప్రాంతాలైన నెల్లూరు, ప్రకాశం, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన విద్యార్థులకు భోజన సదుపాయాలతో కూడిన విద్యను అందించిన మహోన్నత వ్యక్తి రాధాకృష్ణమూర్తి అన్నారు. 62సంవత్సరాల క్రితమే విద్యాసంస్థలకు నాంది పలకడమే కాకుండా ప్రభుత్వ వసతిగృహం, మేనేజ్‌మెంట్ భవన సముదాయాన్ని స్థాపించి నిరుపేద విద్యార్థులకు భోజన వసతితో కూడిన విద్యను అందించడం గొప్ప విషయమన్నారు.ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇదేపాం౹శాలలో ఉపాధ్యాయులుగా రాణిస్తున్నారన్నారు . నేడు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అధికారులుగా,డాక్టర్లుగా , ఇంజనీర్లుగా , ఉపాధ్యాయులుగా , వ్యాపార రంగాల్లో విశేషంగా రాణిస్తుండడం రాధాకృష్ణమూర్తి ఘనతే అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ఉపాధ్యాయులందరూ అకుంఠిత దీక్షతో విధులు నిర్వ హించాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలుబోయిన రమేష్, ఉపాధ్యాయులు పి.వి జయకుమారి, ఎ.సుభాషిణి, టి.సురేష్, పి.సీతామహాలక్ష్మి, ఎం.లక్ష్మీప్రసన్న , బి.కృష్ణమూర్తి, ఎస్.కె.నజియా, హసన్, సూరా రామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జువ్వలదిన్నెలో 11 నుంచి ప్రత్యేక కార్యక్రమాలు

**బిట్రగుంట, ఆగస్టు 4 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నెలోని అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు స్మారక భవనంలో ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా ఈ నెల 11 నుండి 15వ తేది వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో నాసరరెడ్డి తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో జిల్లాలో స్వాతంత్ర సమరయోధులు, పోరాట ఉద్యమాలలో పాల్గొన్న వారు నివసించిన ప్రదేశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిన విషయం విధతమే. అందులో భాగంగా శ్రీ పొట్టి శ్రీరాములు నివసించిన అమరజీవి స్మారక భవనాన్ని ఇందు కోసం జిల్లా కలెక్టర్ ఎంపిక చేశారు.

## ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవ వేడుకలు



**సంగం ఆగష్టు 4 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డినేతృత్వంలో ఆజాదికా అమృత్ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర వ్వహించారు.ఉపాధ్యా యులు,విద్యార్దులు దేశనాయకుల పోటోలతో,మువ్వన్నెల జెండాలతో గ్రామంలోపెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతుకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ఆజాదికా అమృత్ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు.75 సంవత్సరాలు స్వాతంత్ర్యం వచ్చిపూర్తి అయిన సందర్బంగా ప్రతి ఒక్కరు స్వాతంత్రం గురించి,స్వాతంత్ర సమరయోదుల గురించి తెలుసుకోవాలని ఆయన సూచించారు.వారిని ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడలలో నడవాలని పిలుపుని చ్చా రు.ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ లక్ష్మీలావణ్య,ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివశంకర్‌రెడ్డి, ఎంపిపి స్కూల్ హెచ్ఎంఈశ్వరయ్య,ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ,అంగన్‌వాడీ వర్కర్ సుగుణమ్మ,వాలింటరీ ప్రదీప్ విద్యార్దులు,గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## గాలి వీస్తే కరెంటు గోవిందా

**బిట్రగుంట, ఆగస్టు 4 ప్రభాతవార్త** బోగోలు మండలంలో కొద్దిపాటి వర్షం కురిసినా, గాలి వీచినా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కల్గుతుంది. మండలానికి సరఫరా అయ్యే విద్యుత్ కావలి నుండి ముసునూరు,తదితర చోట్ల ఎన్నో సంవత్సరాల క్రిందట వేసిన విద్యుత్ తీగలకు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో తరచు అంతరాయం కలుగుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో చినుకు పడితే అంధకారమే. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తరచు విద్యుత్ సరఫరాలో తలెత్తే అవాంతరాల్ని పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## ఘనంగా కాకాని వెంకటరత్నం జయంతి వేడుకలు



**అనంతసాగరం,ఆగస్ట్4,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ మధుసూధన్‌రావ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు కాకాని వెంకటరత్నం 120వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాకాని వెంకటరత్నం చిత్రపటానికి ఎంపిడిఒ మధుసూధన్‌రావ్ ,మండల కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు , ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యులుగా, పిసిసి అధ్యక్షులుగా ,మంత్రిగా పనిచేశారన్నారు. క్విట్ ఇండియా, ఉప్పు సత్యాగ్రహంలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. 1972లో జరిగిన జైఆంధ్ర ఉద్యమంలో పోలీసులు విద్యార్థులపై కాల్పులు జరిపి విద్యార్థులు మరణించారనే వార్త విని గుండెపోటుతో మరణించారన్నారు. ఆయన తుదిశ్వాస వరకు జై ఆంధ్ర ఉద్యమం కోసమే పోరాడి ఉక్కుమనిషిగా పేరొందాడన్నారు. ఈకార్యక్రమంలో శశిధర్‌శర్మ, చంద్రశేఖర్‌శర్మ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**అనంతసాగరం,ఆగస్ట్4,ప్రభాతవార్త:** ఆజాదిక అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బట్రెడ్డి ప్రసన్న ఆధ్వర్యంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత , ఉన్నత పాఠశాలల స్థాయిలో విద్యార్థిని, విద్యార్థులకు దేశభక్తి గేయాలాపన పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధనరావ్, మండల విద్యాశాఖాధికారి ఎం.బాలకృష్ణారెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువు, ఆటపాటలే కాకుండా దేశభక్తి గీతాలపై మక్కువ చూపాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ఎంపిడిఒ ఎ.మధుసూధన్‌రావ్, ఎంఇఒ బాలకృష్ణారెడ్డిలు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు




**అనుమసముద్రంపేట,ఆగస్ట్4,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లా ప్రజాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాలతో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 4వ రోజు ఏఎస్‌పేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్థానిక కస్తూరిభా గాంధీ బాలికల పాఠశల విద్యార్థులతో దేశభక్తి జాతీయ గీతాల ఆలాపన , వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మొదటగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.భాస్కర్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పరిపాలనాధికారి శ్రీనివాసరావ్ ప్రార్థనాగీతంగా గాంధీ మహాత్మునిపై గుర్రం జాషువా రచించిన గీతాన్ని ఆలపించారు .ఈసందర్భంగా ఎంపిడిఒ భాస్కర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువుకొని దేశ సేవ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఇఒఆర్‌డి యస్దాని, కెజిబి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, హెడ్స్ స్వచ్ఛందసంస్థ నిర్వాహకులు వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, ఎంజిఎ న్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు .

## విద్యార్దులకు నోటిబుక్స్ పలకలు ,ప్లేట్లు పంపిణి

**సంగం ఆగష్టు 4 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం ఎంపిపి స్కూల్ మెయిన్‌లోపూర్వ విద్యార్థి ఖాదర్ మస్తాన్ విద్యార్దులకు నోటిబుక్స్,పలకలు,ప్లేట్లు పంపిణి చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్‌ఆనం ప్రసాద్‌రెడ్డి పాల్గోన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతుఖాదర్‌మస్తాన్ దాతృత్వం అభినందనీయమని అన్నారు.గత 15 సంవత్సరాలనుండి స్వగ్రామం పై మమకారంతో ఆయన ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారనిఆయన పలువురుకి ఆదర్శమని అన్నారు.ఈ సందర్బంగా ఆయన ను అభినం దించారు.ఈకార్యక్రమంలో సరస్వతీ పూజ కూడా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు ఈశ్వరయ్య,ఉపాధ్యాయులు చిలుకోటి విజయలక్ష్మీఅంగన్‌వాడీ వర్కర్ ఆర్ సుగుణమ్మ,వాలింటరీ ప్రదీప్, పిల్లల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## వర్షంలో కొనసాగిన ఎమ్మార్పీఎస్ నిరస దీక్షలు



వింజమూరు,ఆగస్ట్4,ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణకు బిజెపి ప్రభుత్వం ఇచ్చినమాటను నిలబెట్టుకోవాలంటూ వింజమూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట 3వరోజు వర్షంలో ఎమ్మార్పీఎస్ నేతలు నిరసన దీక్ష కొనసాగించారు. దుత్తలూరు మండల ఎంఎస్‌పి నాయకులు గురువారం జరిగిన నిరసన దీక్షలో కొంగా రవి మాదిగ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి దీక్షలో భాగంగా ఎంఎస్‌పి జిల్లా నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి 8ఏళ్ళు గడుస్తున్నా వర్గీకరణ అంశమే చేర్చలేదన్నారు . ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమాదిగ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. బిజెపి సంకల్ప సభలో నిరసన తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించేంతవరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు గంగపట్ల వెంకటేష్, హరికృష్ణ, రవీంద్ర, వర్ల తిరుమలేశు, నందిపోగు వెంగళరావ్, అంకి వెంగళరావ్, గంగపట్ల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** ఈ పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణమాదిగ ఆదేశాలతో కావలి తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలేనిరాహార దీక్ష శిబిరం గురువారం నాటికి నాల్గవ రోజుకు చేరింది. ఈ శిబిరంలో ఎంఇఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, చేవూరు కిరణ్ మాదిగ, అక్కిలిగుంట యేసురత్నం మాదిగ, టి.శ్రీను, పి.సంతోష్, జస్వంత్, లోకేష్, విష్ణు, రోశయ్య, రమతుల్లా, సునీల్, పెంచలయ్య, వెంకయ్య,మల్లి మాదిగ, మహిళా నాయకురాలు జానకి మాల తదితరులు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై బిజెపి నేతలు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాకాని పక్షంలో బిజెపి నేతల్ని మాదిగ వాడలలో తిరగనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరికలు చేశారు.

## నిరుపేదకు కుట్టుమిషన్, వంద మందికి అన్నదానం



**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** ఒక నిరుపేద మహిళ స్వయం ఉపాధి కోసం ఉచితంగా కుట్టుమిషన్ అందజేయడంతో పాటు వంద మందికి అన్నదానం చేసి ఆకలి తీర్చడం ఎంతైనా అభినందనీయమని కావలి టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. కావలి పట్టణ జనతాపేటకు చెందిన ఒట్టూరు రమణమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని వారి కుమారులు శ్రీనివాసులు, రమేష్, సుధాకర్ కుమార్తె శేషమ్మలు సంయుక్త సేవా సంస్థ ద్వారా గురువారం కుట్టుమిషన్ వితరణ చేసి అన్నదానం చేశారు. బుడమగుంట గిరిజన ప్రాంతంలోని వంద మంది పేదలకు చికెన్ బిర్యానీ, గుడ్లు, అరటిపండ్లు, స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టు టౌన్ సిఐ మల్లికార్జునరావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దాతలు తల్లిదండ్రుల మీద వున్న ప్రేమతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ముదాహవమన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, విశ్రాంత అధ్యాపకులు యం.వి.యన్.ప్రసాదరావు, కుట్టు శిక్షణ ట్రైనర్ ఆయేషా, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువసంఘర్షణ యాత్రను జయప్రదం చేయాలి

**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** బిజెవైయం చేపట్టిన యువసంఘర్షణ యాత్ర శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కావలికి చేరుతుందని జయప్రదం చేయాలని బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి పిలు పునిచ్చారు. గురువారం కావలిలో మీడియాతో మాట్లాడారు. బిజెపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెవైయం యువసంఘర్షణ యాత్ర చేపట్టిందన్నారు. ఈ నెల 2వ తేది తిరుపతిలో ప్రారంభమైన యువ సంఘర్షణ యాత్ర నేడు కావలికి చేరుకుంటుందన్నారు. బిజెపి నేతలు, బిజెవైయం నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు తరలివచ్చి పాల్గొనాలన్నారు.

## వంద మంది నిరుపేదలకు అన్నదానం

**కావలి, ఆగస్టు 4 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం వంద మంది నిరుపేదలకు అన్నదానం చేశారు. సంగం మండలం కూనలమ్మపాడు గ్రామానికి చెందిన దాత మన్నం తిరుపాలు సహకారంతో కావలిలోని పేదలకు అన్నదానం చేశారు. దాత కుమార్తె మౌనిక వివాహాన్ని పురస్కరించుకొని పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీ బాషా, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, విజయదేవరకొండ, చేవూరు ప్రభయ్య, అంచిపాక హజరత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## శవ రాజకీయాల నుంచి పుట్టిన పార్టీ వైసీపీ



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** శవ రాజకీయాల నుంచి పుట్టిన పా ర్టీ వైసీపీ అని అందుకే వారు నిత్యం శవ రాజకీయాలు చేస్తుంటారని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి దుయ్యబట్టారు. కోవూ రులోని పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యదైవం దివంగత ఎన్టీఆర్ కుమార్తె మృతిని సైతం రాజకీయం చేస్తూ నికృష్ట రాజకీయాలకు వైసీపీ పాల్పడుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, మాజీ మంత్రి లోకేష్ బాబులు తమకు వీలైనంత వరకు వేరే వారికి సహాయం చేసే వారే కానీ వేరే వారి ఆస్తులకు ఆశ పడే వారు కాదన్నారు. రాష్ట్రంలో నారా లోకేష్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి ఆయన ప్రతిష్టను దిగజార్చేందుకు వైసీపీ కుట్రలు చేస్తుందన్నారు. లోకేష్ వలనే ఉమామహేశ్వరి ఉరి వేసుకుని చనిపోయిందని భూటక ప్రచారాలను వైసీపీ నాయకులు చేపట్టడం దారుణమన్నారు. 2019 ఎన్నికలకు ముందు తన సొంత బాబాయిని బంధువులే హత్య చేస్తే చంద్రబాబు నాయుడు హత్య చేయించారని ఊరు వాడా ప్రచారం చేయించిన జగన్‌మోహన్‌రెడ్డి మూడు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు బాబాయి హంతకులు ఎవరో తేల్చలేదన్నారు. గతంలో చెన్నైకు చెందిన శేఖర్‌రెడ్డి ఇంట్లో నోట్ల కట్టలు బయట పడితే లోకేష్ బినామి అని ప్రచారం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ఇసుక, సిలికా మొత్తం అతనికే ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ముఖ్యమంత్రి నిజస్వరూపం తెలుసుకున్నారని, రానున్న ఎన్నికల్లో ఆపార్టీకి శృంగబం గం తప్పదన్నారు.

## కైలాస భూమిలో అదనపు గది నిర్మాణం



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కోవూరులోని కైలాస భూమిలో గురువారం 10 లక్షల వ్యయంతో చేపట్ట నున్న నూతన భవనానికి సాంప్రదాయబద్ధంగా శంకు స్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. కోవూరుకు చెందిన బండి సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఈ భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు ముందుకు వచ్చారు. ప్రధానంగా ఈభవన నిర్మాణానికి కారణం బాడుగఇంట్లో ఉండే వారు ఎవరైనా అకస్మాత్తుగా మృతిచెందితే ఆ ఇంటి యజమానులు అక్కడ అంత్యక్రియలు నిర్వహించేందు కు ఒప్పుకోని సందర్భాలు అనేకం ఉన్నాయి. దీంతో అటువంటి వారి కోసం ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు కైలాస భూమి నిర్వాహకులు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి తెలిపారు. ఈ భవన నిర్మాణానికి ముందుకు వచ్చి సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

## అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్ర సేవలను తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టి గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలన్నారు. అదేవిధంగా తల్లిపాలల్లో బిడ్డకు కావాల్సిన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, వాటితో పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా ఈ పాలల్లో ఉందని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఆయాలు తదితరులు ఉన్నారు.

## భారీ స్థాయిలో అన్నదానం



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయ నిర్వాహకులు భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక శివాలయ ప్రాంగణంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్య తరగతి లేఔట్లను పరిశీలించిన అధికారుల బృందం



**కందుకూరు,ఆగస్టు4,ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని వరాల సాయినగర్‌లో ఏర్పాటు చేస్తున్న మధ్యతరగతి లేఔట్లను గురువారం ఉన్నతాధికారులు సందర్శించారు.అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను వారు తిలకించారు.ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీమతి సింగరాజు మీనాకుమారి,వైస్ చైర మ్‌న్ నిరంజన్‌రెడ్డి,హిమబిందు,జానీబాషా,శారద,స్థానిక మున్సిపల్ కమీషనర్ మనోహర్‌ల బృందం పరిశీలించడం జరిగింది.ప్లాట్లకు సంబంధించిన హద్దు రాళ్లుఏర్పాటు చేయడం,డ్రైనేజీ పైప్‌లైన్లు ఏర్పాటు,రోడ్లు నిర్మాణం అక్కడ చెట్లు నాటడం,వాటిపై శ్రద్ధ తీసుకోవాలనికాంట్రాక్టర్లకు సూచించారు.అక్కడే పార్కు అభివృద్ధి గురించి చర్చించారు.త్వరలో ఈ నిర్మాణ పనులు ప్రారంభిస్తారని కమీషనర్ మనోహర్ తెలిపారు.

## వాలంటీర్ వ్యవస్థలోనే పేద వారికి లబ్ది



**కావలి రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త** గత తెలుగుదేశం పార్టీ పాలనలో జన్మభూమి కమిటీలు ఏ విధంగా పనిచేశాయో, ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో వాలంటీర్ వ్యవస్థ పేద వారికి ఏ విధంగా లబ్ది చేస్తుందో ప్రజలు చూస్తున్నారని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె పంచాయతీలో గురువారం జోరువానలో సర్పంచ్ చలంచర్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి భారీ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, ఇంకా ఏమైనా సమస్యలు వున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. మన్నంగిదిన్నె పంచాయతీలో ప్రతి కుటుంబం ప్రభుత్వం ద్వారా లబ్ది పొందడం జరిగిందన్నారు.పలు కుటుంబాలు 3లక్షల నుండి 5 లక్షల వరకు లబ్దిపొందారన్నారు.మహిళలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం చాలా సంతోషంగా వుందన్నారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా ప్రజలు వచ్చి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పడం చూస్తుంటే చాలా సంతృప్తినిచ్చిందన్నారు గ్రామంలో చిన్నచిన్న సమస్యలు అంటే కాలనీకి రోడ్డు అడిగారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంజూరు చేసిన 20 లక్షల రూపాయలతో రోడ్లు,డ్రైన్లు, విద్యుత్ స్తంభాలు ఎక్కడ అవసరమో అక్కడ తప్పకుండా వేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేద వాడికి పార్టీలకు అతీతంగా లబ్దిచేకూరాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యమన్నారు. గ్రామాల బాగుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. తెలుగుదేశం పాలనలో జన్మభూమి కమిటీల ద్వారా ఏ పనులు జరగలేదన్నారు. వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియమించిన వాలంటీర్ల ద్వారా ప్రతి పేద వానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు,జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, వైసిపి నాయకులు సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నారాయణ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం



**కావలి రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త** కావలి నారాయణ జూనియర్ కళాశాల మ్యాథమ్యాటిక్స్ అధ్యాపకుడు పాకల వెంకట్రావుకు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉలవపాడు గ్రామానికి చెందిన పాకల లక్ష్మమ్మ, కొండమ్మల కుమారుడు వెంకట్రావు. ఆయన ప్రొఫెసర్ డి.భారతి పర్యవేక్షణలో డ్యూయల్ కో-ఫజీ అండ్ డ్యూయల్ కో-వేగ్ సబ్ ఆర్డర్డ్ ఫైనేట్ గామనియర్ రింగ్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ లభించింది. వెంకట్రావు మ్యాథమ్యాటిక్స్‌లోని ఆల్జీబ్రాలో ఎంతో ప్రావీణ్యం పొందారు.ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన వెంకట్రావును నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ నాగిరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. వెంకట్రావుకు డాక్టరేట్ లభించినందుకు ఆయన స్వగ్రామమైన ఉలవపాడులోని మిత్రులు, సన్నిహితులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కందుకూరు, ఆగస్టు4,ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి గురువారంప్రారంభించారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరా గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు పా మూరు రోడ్డులో కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు.ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరుప్రాంతంలో గ్యాస్ ఏజెన్సీలు ప్రజలకు చేరువయ్యే విధంగా నిర్వహకులు పనిచేయాలన్నారు.ప్రభుత్వం ఇచ్చేసబ్సీడీ సిలెండర్లను అర్హులకు సకాలంలో అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కందుకూరు ఆర్డీవో సుబ్బారెడ్డి,తహశీల్దార్ సీతారామయ్య,ఇండియన్ గ్యాస్ సరఫరా జిల్లా మేనేజర్ భాస్కర్‌రావు,స్థానిక నిర్వహకులు నాగరాజు,చెరుకూరి వంశీ హాజరైయ్యారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కార్యాలయం ప్రారంభం అనంతరం ప్రత్యేక పూజలునిర్వహించారు.కాగా ఈ ఏజెన్సీ ప్రారంభానికి టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు,నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్‌లు విడివిడిగా హాజరైయ్యారు.

## నల్లపరెడ్డి ట్రస్టు ద్వారా రూ. 25 వేలు వితరణ



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త** : కోవూరు మండలం మోడేగుంట ఉరగామానికి చెందిన మానస అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆ యువతికి వైద్య పరీక్షలు నిమిత్తం నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. 25 వేలు నగదును స్వయంగా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు భరోసా కల్పించారు. వారు ఆయనను ముఖులిత హస్తాలతో నమస్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ కె. శ్రీలత, గ్రామ సర్పంచ్ రమణారెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరి, ఈవోపీఆర్డీ కల్పన, ఏఈలు అశోక్‌కుమార్ సింగ్, పరమేశ్వరలింగం, జగదీష్, నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, శ్రీధర్‌రెడ్డి, జగదీష్, సాయి యశ్వంత్, అంజన్‌రావు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా నాగవరపమ్మ మహా కుంభాభిషేకం



కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో మహా కుంభాభిషేక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా సాంప్రదాయబద్దంగా గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా రుత్వికుల పర్యవేక్షణలో హోమాలు , కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు కన్నులపండువగా సాగాయి. కోవూరుకు చెందిన అత్తిపల్లి వీరారెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ కార్యక్రమాలను ఊహించని విధంగా చేపట్టడంతో భక్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా 108 కలిశాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**కోవూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త** : ముఖ్యమంత్రి మేదస్సు నుంచి పుట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల్లో ఊహించని స్పందన వచ్చిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం మోడేగుంట గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్తే ప్రతి ఒక్కరూ ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫథకాలు మా ఇంట్లో 1 నుంచి 3 వరకు వచ్చాయని ఆనందంతో చెప్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా అమలు చేయడమే కాకుండా ఇవ్వని హామీలు కూడా అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే ప్రభుత్వ పథకాలు అందిజేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అనానరు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే మేలు అని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా అభివృద్ధి, సంక్షేమం ఎక్కడా ఆగలేదన్నారు.

### - ఉనికి కాపాడుకునేందుకే ప్రతిపక్షాల విమర్శలు

కేవలం మాసిపోతున్న తమ ఉనికిని కాపాడుకునేందుకే ప్రతిపక్ష పార్టీలైన సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు ప్రభుత్వం లేనిపోని విమర్శలు చేస్తున్నాయని ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో పయనింపజేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు విమర్శలు చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు. దత్త పుత్రుడు పవన్‌కళ్యాణ్ తలుక్కున మెరిసే సినిమా స్టారే కానీ ప్రజలకు సేవ చేసే రియల్ స్టార్ కాదన్నారు. అప్పుడప్పుడు తలుక్కున మెరిసి లేనిపోని విమర్శలు చేసి షుటింగ్‌లకు వెళ్లడం ఆయనకు రివాజ్‌గా మారిందన్నారు. ఆ పార్టీని కూడా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పూర్తిగా వయస్సు అయిపోయిందని, ఆరోగ్యం సరిగా లేక ఏదో మాట్లాడుతున్నారని, హైదరాబాద్‌కు వెళ్లి మనవడితో కాక్షేపం చేసుకోమని ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఆయనకు సెలవు చీటీ ఇచ్చారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో జరిగిన అన్ని ఎన్నికల్లో వైసీపీ విజయదుందుభి మోగించిందన్నారు. ఎక్కడా కూడా టీడీపీ వైసీపీకి పోటీ ఇవ్వలేని పరిస్థితిలో ఉండిపోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీ పూర్తిగా కనుమరుగయిపోవడం కాయమని ప్రసన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతునానయా.. ఏమైనా సమైస్యలు ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మోడేగుంట పంచాయతీకి 10 లక్షల్లో 5 లక్షలు సైడ్ డ్రైన్ నిర్మాణానికి, 5 లక్షలు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేస్తున్నామన్నారు. నాడు-నేడు ద్వారా ఈ గ్రామంలో 30 లక్షలతో నూతన భవన నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కిషోర్ సింగ్, నల్లపరెడ్డి జగదీష్‌కుమార్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ కె. శ్రీలత, గ్రామ సర్పంచ్ రమణారెడ్డి, తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరి, ఈవోపీఆర్డీ కల్పన, ఏఈలు అశోక్‌కుమార్ సింగ్, పరమేశ్వరలింగం, జగదీష్, ట్రాన్స్‌కో ఏఈ రమేష్, నేతలు కె. మల్లికార్జున, కె. ప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, శ్రీధర్‌రెడ్డి, విజయసేనారెడ్డి,కోవూరు సర్పంచ్ విజయమ్మ, జగదీష్, సాయి యశ్వంత్, అంజన్‌రావు, తదితరులు ఉన్నారు.

## రూ. 40 రూపాయలకు మూడుపూట్ల భోజనమా..




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త** ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతిగృహాలలో 2018 ధరలను అనుసరించి కొనసాగుతున్న మెనూను మార్చాలని..లేని పక్షంలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా బిల్లులను చెల్లించాలని కోరుతూ ఏపి స్టేట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు రాష్ట్ర అధ్యక్షులైన ఈదూరు విజయకుమార్ నేతృత్వంలో గురువారం కలెక్టరేట్‌లో డిఆర్వో వెంకట నారాయణమ్మకు వినతిపత్రం అందజేశారు. 2018లో వున్న ధరల మేరకే ఇప్పటికీ హాస్టల్ విద్యార్థులకు బోజనాలు పెట్టాలనడం విడ్డూరంగా వుందన్న వారు ఒక్కో విద్యార్థికి రోజుకు రూ. 40 రూపాయలకు మూడు పూట్లా ఎలా బోజనం పెట్టడం ఎలా సాధ్యపడుతుందో అధికారులు ఆలోచించాలన్నారు. 2018కి ఇప్పటికీ నిత్యావసర సరకుల ధరలు నాలుగైదు రెట్లు పెరిగాయన్న వారు ఈ నేపధ్యంలో ఆ ధరలకు ఇప్పుడు విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కష్టంగా వుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెట్టగలిగే విధంగా మెనూను సవరించాలని వారా వినతిపత్రంలో డిఆర్వోను కోరారు. విజయకుమార్‌తోపాటు కేశవులు, వెంకటయ్య, రాంబాబు, శ్రీనివాసులు, పద్మనాభరెడ్డి తదితరులు డిఆర్వోకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

## గ్రామీణ పేదల హక్కులకై కలెక్టరేట్ వద్ద ధర్నా




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త** గ్రామీణ పేదల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీల ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ధర్నాలో పాల్గొన్న ఆయా సంఘాల ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ పేదల హక్కులను పరిరక్షించాలన్నారు. ఉపాధిహామీపథకం చట్టాన్ని సమర్ధవంతంగా అమలుచేయాలని. ఇందుకోసం కేంద్రబడ్జెట్‌లో రూ. 2.40 కోట్లు కేటాయించాలన్నారు. ఇక భూసీలింగ్, అటవీహక్కులు 9-77, 1-70 చట్టాలను అమలుచేసి భూమిలేని ప్రతి కుటుంబానికి భూపంపిణీ చేయాలని, ఇంటిస్థలం ఇవ్వడంతోపాటు రూ. 6 లక్షలకు ఇంటి వ్యయం పెంచాలన్నారు. అదేవిధంగా పెరుగుతున్న ధరలను తగ్గించి రేషన్‌కార్డు వున్న ప్రతి కుటుంబానికి ఆహారభద్రత చట్టం ద్వారా 14 రకాల సరకులు ఇవ్వాలని, 55 సంవత్సరాలు నిండిన పేదలకు నెలకు రూ. 5 వేలు పెన్షన్‌గా అందించాలన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని పునరుద్ధరించి అమలు చేయాలన్న వారు వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం తీసుకురావాలన్నారు. ఇక కౌలురైతులకు గుర్తింపుకార్డులు, రైతులకు స్వామినాధన్ కమిటీ సిఫార్సులను అమలుచేయాలని, కార్మికులకు స్పష్టమైన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు నినాదాలు చేసిన ఆయా సంఘాల ప్రతినిధులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో అధికారులకు అందజేశారు.

## మానవత్వం చాటిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరురూరల్, ఆగష్టు4 ప్రభాతవార్త** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మరోమారు మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం ఉదయం నగరంలో కురిసిన వర్షాలకు మాగుంటలేఅవుట్ అండర్‌బ్రిడ్జి వద్ద నీరు నిలిచి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఓకారు వర్షపు నీటిలో ఆగింది. ఆమార్గాన వెళ్తోన్న ఎమ్మెల్యే కోటంరెడ్డి ఆగిన కారును కొంత మేరకు నెట్టారు. దీంతో మరింతమంది కారును ముందుకు తోయడంతో వాహనాల రాకపోకలు సజావుగా సాగాయి. తాను ఎమ్మెల్యేనని భీష్మించుకుని కూర్చోకుండా సాదాసీదాగా కారు నెట్టి ఆయన పలువురికి ఆదర్శప్రాయమయ్యారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డిని కలసిన కమిషనర్ హరిత



**నెల్లూరురూరల్, ఆగష్టు4 ప్రభాతవార్త** నగరపాలకసంస్థ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిత గురువారం వైకాపా గ్రా మీణ నియోజకవర్గ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్ పరిధిలోని వివి ద అభివృద్ధి కార్యక్రమాలను ఈసందర్భంగా సమీక్షించారు.

## గుట్టంపాటిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలి




**నెల్లూరు ఆగస్టు 4, ప్రభాతవార్త-వైద్యం** ఆడపడుచులపై నీచాతి నీచంగా పోస్టులు పెడుతున్న గుట్టంపాటి. దేవేంద ర్‌రె డ్డి, ఏ2 ముద్దాయి విజయసాయిరెడ్డిలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు డిమాండ్‌చేశారు. గురువారంనగ రం లోని గుప్తా పార్కు సమీపంలోని ఆ కార్యాలయంలో విలేఖరు లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ధర్మవరం మాట్లాడుతూ ఎన్టీఆర్ కూమార్తె ఉమామహేశ్వరి తీవ్ర అనారోగ్యంతో బాధప డుతూ ఆత్మహత్య చేసుకుంటే దానిపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్న గుట్టంపాటి.దేవేందర్‌రెడ్డి, విజ యసాయిరెడ్డిలను ఏమనాలో అర్థం కావడంలేదన్నారు. గతంలో అసెంబ్లీ, నేడు సోషల్ మీడియాలో నంద మూరి కుటుంబ ఆడపడుచులను అవమానిస్తున్న వారిని సీఎం జగన్ ప్రోత్సాహించడాన్ని దుర్మార్గమన్నారు. మీ ఇంటిలో ఆడవాళ్ళపై ఇలా ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకుంటావా జగన్ అని ఆయన ప్రశ్నించారు. తండ్రి మరణాన్ని రాజకీయాలకు వాడుకున్న నీచుడు జగన్‌కి కుటుంబ విలువల ఏమి తెలుస్తాయని ధర్మ వరం అన్నాడు. తండ్రి, బాబాయిలను చంపేసి సానుభూతితో గెలిచిన నీతి మాలిన వైకాపా పార్టీకి నైతిక విలువలు గురించి తెలియదన్నారు. చంద్రబాబు, లోకేష్‌లపై నిత్యం విషం చిమ్ముతున్నా తప్పుడు లెక్కలు రాసి జైలు కెళ్ళిన వారికి తప్పుడు ప్రచారం చేయడం ఒ లెక్కాని విమర్శించారు. ఒక మనిషి మరణించి ఉంటే ఆ కుటుంబంపై అభాండాలు వేయడం హేయమైన చర్యన్నారు. ఇలాంటి శవ రాజకీయాలు జగన్, ఆయన పార్టీ నాయకులకు అలవాటుగా మారిపోయిందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారు అలాంటి ప్రచారాలను ఇక మానుకోకపోతే వారిపై పోలీసుస్టేషన్‌లో కేసులు పెట్టడానికి వెనుకాడబోమని ఆ యన హెచ్చరించారు. నందమూరి కుటుంబానికి బేషరతుగా దేవేందర్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలు క్షమాపణలు చెప్పాలని టీడీపీ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశాడు. అధికార పార్టీ చేస్తున్న అన్యాయాలను, అక్రమాలు, దౌర్జన్యాలు, దాడులు అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే వైకాపాకి తగిన గుణపాఠం చెప్పనున్నారని సుబ్బారావు హెచ్చరించారు.

## బుచ్చి కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన చంద్రశేఖర్‌రెడ్డి



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం కమీషనర్‌గా చంద్రశే ఖ ర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నాయుడుపేట మున్సిఫల్ కమీ షనర్‌గా పనిచేసిన ఆయన ఆయన ఇక్కడబదలీపై వచ్చారు.గతంలో ఇక్కడ కమీషనర్‌గా పనిచేసిన శ్రీనివాసరావునాయుడుపేటకు బదలీ అయ్యారు.బాధ్యతలు స్వీకరించిన కొత్త కమీషనర్‌కిసిబ్బంది అది .కారులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడు తుతనకు పూర్తి స్ధాయిలో ప్రజలు సహాయసహాకారాలు అందించాలని కోరారు. అనంతరంచైర్‌పర్సన్ మోర్ల సుప్రజను ఆయన మర్యా దపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమెఆయనక అభినందనలు తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం నగరం అబి. వృద్దికి పూర్తి స్ధాయిలోకృషి చేయాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన నెల్లూరు కమీషనర్



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన హరిత జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబును గురు వారం క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా హరిత గతంలో జిల్లా నీటియాజమాన్యసంస్థ (డ్వామా) ప్రాజెక్ట్ డైరక్టర్‌గా, నెల్లూరు ఆర్‌డిఓగా పనిచేసిన విషయం విదితమే.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 4 ప్రభాతవార్త** స్వచ్ఛమై ఓటర్ల జాబితా తయారీకి చర్యలు తీసుకోవాలని వెంకటగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి అయిన జిల్లా గ్రామీణాభివృద్దిసంస్థ (డిఆర్‌డిఏ) ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాం బశివారెడ్డి ఆ నియోజకవర్గంలోని సహాయ రిటర్నింగ్ అధికారులయిన తహసీల్దార్లకు, బూత్‌లెవల్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ ఆవరణంలోని డిఆర్‌డిఏ కార్యాలయం నుండి ఆయా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఓటర్ల జాబితా తయారీ, కొత్త ఓటర్లన మోదు, ఓటర్ల మార్పులు-చేర్పులు-సవరణలు, పోలింగ్‌కేంద్రాల మార్పు, ఓటర్‌కార్డుకు ఆధార్‌నంబర్ అనుసంధానం తదితరాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటర్‌గా నమోదు చేయాలని ఇందుకు సంబంధిం చిన స్పెషల్ సమ్మరీ రివిజన్ పక్కాగా నిర్వహించాలన్నారు. బూత్‌లెవల్ అధికారులు (బిఎల్‌ఓ)లు కాలేజీలను వెళ్ళి అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలన్న పీడీ అదేవిధంగా ఓటర్లజాబితాలో చేర్పులు- మార్పులు-సవరణలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పును కోరిన ఓటర్లకు అందుకు సంబంధించి అవకాశం కల్పించాలన్న సాంబశివారెడ్డి స్వచ్ఛ మైన ఓటర్ల జాబితా తయారీకి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అవసరమైన చోట పోలింగ్‌కేంద్రాల మార్పుకు చర్యలు తీసుకోవాలన్న ఆయన ఓటర్‌కార్డుకు ఆధార్‌నంబర్‌ను అనుసంధానం చేసే ప్రక్రియను పక్కాగా నిర్వహించాలన్నారు. ఇందుకోసం ఓటర్ ఆధార్‌కార్డు జెరాక్స్‌ను ఓటర్ సంతకంతో తీసుకో వాలన్నారు. ఇందుకు సంబంధించి ఓటర్లు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా ఆధార్ సమాచారం గోప్యంగా వుంచబడుతుందని వారికి తెలియజేయాలన్నారు.

## బుచ్చి ఆర్‌టిసి బస్టాండ్‌లో క్యాంటిన్ ప్రారంభం



**బుచ్చి ఆగష్టు 4 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఆర్‌టిసి బస్టాండ్‌లో గురువారం మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజబాబ్లు క్యాంటిన్‌ని ప్రారంభించారు.గత కొంత కాలం మూసివేసివున్న ఆర్‌టిసి డిపోనుప్రారంభంచి అక్కడ ప్రయాణికులకు క్యాంటిన్ సౌకర్యం ఏర్పాటు చేశారు.ఆర్‌టిసి డిఎంపూర్తి స్ధాయిలో తమ సహకారం అందిస్తామని తెలిపారు.
ప్రయాణికులు ఆర్టీసి బస్టాండ్‌లోవచ్చే విధంగా చూస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మెన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లురహమత్‌భాషా, యానాదిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ ఇర్షాద్ , వైసిపి నాయకులు పఠాన్‌మహబూభాషా,విల్సన్, తదితరులు పాల్గొన్నారు.